# నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక

సంచిక : 370 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 28-2-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు


-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




# తెలంగాణ రైజింగ్‌ను ఎవరు ఆపలేరు

## ఉద్యోగాల కల్పనలో మనమే నెంబర్ - 1

- దావోస్ పర్యటనల వల్ల భారీగా పెట్టుబడులు
- వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ
- దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు సాధించాం
- హెచ్‌సిఎల్ టెక్ క్యాంపస్ ప్రారంభించిన సీఎం రేవంత్



హైదరాబాద్,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

దేశంలోనే తెలంగాణ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరని, 2025వ సంవత్సరంలోనే దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు సాధించామని, తెలంగాణ వన ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే ప్రయత్నం చేస్తున్నామని రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. ఇవి, బయోటెక్ సహా తదితర రంగాల్లో హైదరాబాద్ అగ్రగామిగా ఉందని ప్రశంసించారు.మాదాపూర్‌లో హెచ్‌సిఎల్ టెక్ నూతన -మిగతా 2 లో



## ఐక్యత కోసం జరిగిన మహా యజ్ఞం

- కుంభమేళాతో ప్రపంచమే ఆశ్చర్య పోయింది
- ఎవరికైనా అసౌకర్యం కలిగితే క్షమించండి
- కుంభమేలా ముగింపుపై మోడీ వెల్లడి

న్యూఢిల్లీ,

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక 'మహాకుంభమేళా' ఘనంగా ముగిసింది. 45 రోజుల పాటు సాగిన ఈ కుంభమేళా విశేషాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన బ్లాగ్‌లో రాశారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం -మిగతా 2 లో



## మెట్రోను అడ్డుకున్నట్లు రుజువు చేస్తారా

- కేంద్రాన్ని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారా
- సీఎం రేవంత్ స్థాయిని మరిచి విమర్శలు
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఎవరిని అడిగి ఎన్నికల హామిీలు ఇచ్చారు...ఎవరిని మీరు విమర్శిస్తున్నారని సిఎం రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. మెట్రో రెండోదశను అడ్డుకున్నట్లు రుజువులు చూపాలని సవాల్ చేశారు. విస్తరణకు పైసా -మిగతా 2 లో



## తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలు

- మే 7 నుంచి 31 వరకు గ్రాండ్ ఫినాలె
- వరల్డ్ ఫెస్టివల్‌లో 120కి పైగా పాల్గొననున్న దేశాలు

హైదరాబాద్,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

మిస్ వరల్డ్ పోటీలు అంటే ప్రపంచంలోనే ఓ అరుదైన, అద్వితీయమైన వేడుక. వివిధ దేశాల నుంచి సుందరీమణులు పాల్గొనే ఈ వేడుకలకు ఈసారి తెలంగాణలోని హైదరాబాద్ వేదిక -మిగతా 2 లో

## ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో కాంగ్రెస్

- ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో ప్రభుత్వం
- నీటిని తరలించుకుపోతున్నా పట్టించుకోని వైనం
- సొరంగం పనుల్లో కానరాని పురోగతి
- ఆందోళనకు దిగిన బీఆర్ఎస్..అడ్డుకున్న పోలీసులు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు



నాగర్‌కర్నూలు, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఉన్న ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లోకి వెళ్లేందుకు తమకు అనుమతి ఇవ్వలేదన్నారు. 'సహాయక చర్యలకు ఇబ్బంది అవుతుందని ఇన్ని రోజులు రాలేదు. ఆరు రోజులు గడిచినా చిక్కుకుపోయిన వారి ఆచూకీపై ఇప్పటికీ స్పష్టత లేదని అన్నారు. వారి కుటుంబాలు ఆందోళన చెందుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఎస్ఎల్‌బీసీ కోసం ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.3,300 కోట్లు ఖర్చు పెడితే.. భారాస ప్రభుత్వం రూ.3,900 కోట్లు ఖర్చు చేసింది. ఏపీ ప్రభుత్వం అక్రమంగా కృష్ణా జలాలు తరలించుకుపోతోంది. -మిగతా 2 లో



## తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

- 3న ఓట్ల లెక్కింపు.. ఫలితాల ప్రకటన

హైదరాబాద్,

తెలుగు రాష్ట్రాల్లో ఆరు ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం జరిగిన పోలింగ్ పక్రియ ముగిసింది. ఆంధ్రప్రదేశ్ లో 3, తెలంగాణలో 3 ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ జరిగింది. అయితే, సాయంత్రం 4 గంటల వరకు క్యూ లైన్లలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. ఏపీలో 2 గ్రాడ్యుయేట్, ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. ఉమ్మడి ఉభయ గోదావరి -మిగతా 2 లో



## ఎస్ఎల్‌బీసీ వద్ద ఇంకా వీడని ఉత్కంఠ

వేగంగా కొనసాగుతున్న బురద తొలగింపు చర్యలు

మహబూబ్‌నగర్,

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో పేరుకుపోయిన బురదను తొలగించే ప్రక్రియ షురూ అయింది. గురువారం నాడు సహాయక చర్యల్లో భాగంగా ఒక వైపు డీ వాటరింగ్ చేస్తూ, మరో వైపు బురదను లోకో ట్రైన్ ద్వారా బయటికి తీసుకువస్తున్నారు. టీబిఎం మిషన్ సమీపంలో పడి ఉన్న సామాగ్రిని కూడా తరలిస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి అయితే తప్ప సహాయక -మిగతా 2 లో

## రెండు మూడు నెలల్లో టన్నెల్ పనులు పునఃప్రారంభం

- సహాయక చర్యల పూర్తికి యుద్ధప్రాతిపదికన చర్యలు
- జగన్‌తో అంటకాగి నీటి సౌర్యానికి సహకరించిన బీఆర్ఎస్
- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడి




హైదరాబాద్,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

రెండు, మూడు నెలల్లో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు పునః ప్రారంభిస్తా మని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.రెండు మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేస్తామని అన్నారు.. పదేళ్లపాటు బీఆర్ఎస్ అధికారంలో ఉందని.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ అనుమతుల గురించి మాట్లాడుతున్నారని చెప్పారు. ఆప్పుడు మాట్లాడని నేతలు ఇప్పుడు -మిగతా 2 లో

# తెలంగాణ రైజింగ్‌ను ఎవరు ఆపలేరు

(మొదటి తరువాయి)

క్యాంపస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రసంగించారు. నూతన హెచ్‌సిఎల్ క్యాంపస్ ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. హైదరాబాద్ దేశంలోనే అత్యంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా మారిందని కొనియాడారు. దేశంలోనే తెలంగాణ, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఏడాదిలోనే దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఉద్యోగ కల్పనలో నంబర్‌వన్‌గా నిలిచామని చెప్పారు. ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నానన్నారు. 'తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తానని నేను చెప్పినప్పుడు అది సాధ్యం కాదని కొందరన్నారు. రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యమని నమ్ముతున్నారు. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు. మా పోటీ ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, చెన్నైతో కాదని నేను చెప్పినప్పుడు.. కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు. ఈవీ అడాప్షన్‌లో హైదరాబాద్‌ను నంబర్ వన్‌గా చేశాక.. రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, స్కిల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ హబ్‌గా మారుస్తున్నాం. ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలు అంటున్నారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్‌ను ఇటీవలే ప్రారంభించాం. ప్రపంచంలోని అత్యుత్తమ సమావేశాల్లో ఒకటైన బయో ఆసియా సదస్సును నిర్వహించాం. గ్లోబల్ కంపెనీగా హెచ్‌సీఎల్ టెక్ దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఇది 2.2 లక్షల మందికిపైగా ఉద్యోగులతో 60 దేశాల్లో ఆపరేట్ చేస్తోంది. డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో వరల్డ్ క్లాస్ ఆఫరింగ్స్ క్రియేట్ చేస్తున్నారు. 2007లో హైదరాబాద్‌కు వచ్చినప్పటి నుంచి హెచ్‌సీఎల్ అంచలంచెలుగా పెద్ద స్థాయికి ఎదిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు, సెక్రటరీ జయేశ్ రంజన్ పాల్గొన్నారు.

# తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలు

(మొదటి తరువాయి)

కానుంది. ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసే ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యమివ్వడం అనే మాట వింటుంటేనే హైదరాబాద్ జోష్ పెంచుతుంది. ఒక్కసారి ప్రపంచం దేశాలన్నీ హైదాబాద్ వైపు చూపుతిప్పుకునే ఆ రోజు అతి చేరువలోనే ఉంది. ఈ ఏడాది ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్‌లో చెయ్యాలని నిర్వాహకులు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. దీంతో 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నది. చారిత్రక, వారసత్వ సంపదను ప్రపంచానికి చాటడానికి తెలంగాణకు ఇదొక గొప్ప అవకాశం కానుంది. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటేందుకు అరుదైన ఘట్టం కానుంది. ఈ ఏడాది అందాల పోటీలకు అనువైన ప్రదేశంగా తెలంగాణను ఎంచుకోవడం, అందులోనూ హైదరాబాద్ వంటి మహానగరం ఈ వేడుకలకు సిద్ధమవ్వడం ఈ ప్రభుత్వంలో జరిగే ఓ అద్వితీయం వేడుకగా చెప్పవచ్చు. ఈ ఏడాది మేనెలలో నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతోపాటు గ్రాండ్ ఫినాలేను సైతం హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో 120కి పైగా దేశాలు పాల్గొంటాయి. బ్యూటీ విత్ ఎ పర్పస్ అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ మిస్ వరల్డ్ అందాల పోటీల్లో పాల్గొనే దేశ విదేశాల ప్రతినిధులకు తెలంగాణ స్వాగతం పలకబోతుంది. మే 7 నుంచి ఈ అందాల పోటీలు ప్రారంభం కానున్నాయి. మే 31న గ్రాండ్ ఫినాలే ఉంటుంది. ప్రస్తుత మిస్ వరల్డ్ తర్వాత అందాల సుందరి కిరీటాన్ని ఎవరు ధరిస్తారో గ్రాండ్ ఫినాలే రోజు తేలనుంది. గతంలో న్యూఢిల్లీ, ముంబైలో ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించారు. 71వ ఎడిషన్ ముంబైలోనే జరిగింది. ప్రపంచంలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలున్న హైదరాబాద్ ఇప్పటికే పలు అంతర్జాతీయ వేడుకలకు వేదికైంది. ఐటీ, ఫార్మాసూటికల్, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో దూసుకెళ్తున్న తెలంగాణకు ఈ అవకాశం దక్కడం నిజంగా గర్వించదగ్గ విషయమే. తెలంగాణను పర్యాటకంగా ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం చేసినట్లు సమాచారం. తెలంగాణ జరూర్ ఆనా నినాదంతో టూరిజం శాఖ దేశ విదేశీ పర్యాటకులను ఇప్పటికే ఆహ్వానాలు పంపుతోంది. గొప్ప చేనేత వారసత్వం, అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు, అరుదైన వంటకాలు, విభిన్నమైన కళా వారతస్వమున్న తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను స్వాగతిస్తున్నామని.. మిస్ వరల్డ్ లిమిటెడ్ చైర్మెన్, సీఈఓ జూలియా మోర్లీ, తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ తాజాగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేసారు. మిస్ ఇండియా పోటీలు అంటేనే సుందరీమణుల అలరిస్తారు. అందులోనూ మిస్ వరల్డ్ పోటీలు అంటే ఇంక మాటల్లో చెప్పక్కర్లేదు. ఎంత ఆహ్లదంగా ఉంటుంతో, అంతే స్థాయిలో వివిధ దేశాల యువతుల మధ్య గట్టిపోటీ కూడా సర్వసాధారణం. ఈ పోటీల వేదికగా హైదరాబాద్ బ్రాండ్ వాల్యూని మరింత పెంచడంతోపాటు, ప్రపందేశాల ప్రతినిధులను ఆకట్టుకునేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసింది తెలంగాణ ప్రభుత్వం.

# మెట్రోను అడ్డుకున్నట్లు రుజువు చేస్తారా

(మొదటి తరువాయి)

లేకున్నా పనులు ఎలా చేపడతారని కూడా ఎదురు ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన విమర్శలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. తాను ఏదైనా ప్రాజెక్టును అడ్డుకున్నట్లు నిరూపించాలని సవాల్ విసిరారు. హైదరాబాద్ మెట్రో రెండోదశ ప్రాజెక్టును కేంద్ర క్యాబినెట్ వద్దకు వెళ్లకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. సీఎంగా ఉన్న వ్యక్తి అవగాహనా రాహిత్యంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకి సీఎం కావడం రాష్ట్ర ప్రజల దురదృష్టం. కేంద్ర ప్రభుత్వానికి ఒక విధానం ఉంటుంది.. దానికి అనుగుణంగానే వ్యవహరిస్తారు. రేవంత్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ దుందుడుకుగా వ్యవహరిస్తున్నారు. కేంద్రం నుంచి డబ్బులు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని ఎన్నికల్లో చెప్పారా?' అని కిషన్‌రెడ్డి నిలదీశారు. తెలంగాణకు సిఎం రేవంతా లేక తానా అని ప్రశ్నించారు. ప్రధాని మోడీ నాయకత్వంలో మైనింగ్‌లో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. గనుల శాఖలో నూతన పాలసీ తీసుకొచ్చామని.. 12 ఖనిజాల రాయల్టీని పెంచామని తెలిపారు. ఈ ఏడాది జీఎస్ఐ 448 ప్రాజెక్టుల్లో గనుల అన్వేషణ చేపట్టిందని పేర్కొన్నారు. గనుల అన్వేషణలో ప్రైవేట్ రంగాన్ని కూడా భాగస్వామ్యం చేస్తున్నామని.. ఇందులో భాగంగానే ఈ ఏడాది 12 ప్రైవేట్ కంపెనీలు గనుల అన్వేషణలో భాగస్వామ్యం అయ్యాయని తెలిపారు. ఆఫ్ షోర్ ఏరియాలో ఖనిజాల ఉత్పత్తిని పెంచుతున్నామన్నారు. పలు ఆఫ్ షోర్ మినరల్స్ గుర్తించి వేలం వేయబోతున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 103 బ్లాకుల గనులను వేలం వేశాయని.. ఈ వేలం పక్రియలో 14 రాష్ట్రాలు భాగస్వామ్యం అయ్యాయని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్??పై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. మెట్రో రెండోదశ ప్రాజెక్టును కేంద్ర క్యాబినెట్ వద్దకు వెళ్లకుండా కిషన్‌రెడ్డే అడ్డుకున్నారు. తన మిత్రుడు కేసీఆర్ పదేళ్లలో చేయని పని ఇప్పుడు చేస్తే రేవంత్‌రెడ్డికి పేరొస్తుందనే అలా చేశారని రేవంత్ ఆరోపించారు. నాకు రాష్ట్ర ప్రయోజనాల కంటే పేరు ముఖ్యం కాదు. కావాలంటే అనుమతులు, నిధులు తెప్పించి ఆ పేరును కిషన్‌రెడ్డినే తెచ్చుకోమనండి. నేను కూడా ఆయన పేరే ఊరూరా ప్రచారం చేస్తా. సన్మానం చేసి గండపెండేరం తొడుగుతా. తెలంగాణ అభివృద్ధికి అవసరమైన 5 ప్రాజెక్టులకు సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి విన్నవించాం. వాటికి అనుమతులు, నిధులు తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లదే. లేకపోతే వారిద్దరూ గుజరాత్‌కో.. ఇంకో రాష్ట్రానికో వెళ్లిపోవాలి. తెలంగాణలో వారికి తిండి దండగ' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దీనికి కిషన్ రెడ్డి ఘాటుగా బదులిచ్చారు.

# తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

(మొదటి తరువాయి)

జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ సమయం ముగిసే నాటికి పశ్చిమ గోదావరి జిల్లాలో 65.43 శాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. దీంతో పాటు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విశాఖపట్నం జిల్లాలో 87.30 శాతం పోలింగ్ నమోదు అయింది. ఎన్‌టీఆర్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ముగిసే సమయానికి 61.99 శాతం నమోదు అయింది. మరోవైపు, తెలంగాణలోని మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ముగిసింది. ఉమ్మడి కరీంనగర్- మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి 40.61 శాతం, ఇవే జిల్లాల్లో జరుగుతున్న టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 63.49 శాతం పోలింగ్ నమోదు కాగా, వరంగల్- నల్లగొండ- ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 76.35 శాతం పోలింగ్ నమోదు అయినట్లు తెలిపారు. కాగా, వచ్చే నెల 3వ తేదీన తుది ఫలితాలను ఎన్నికల కమిషన్ వెల్లడించనుంది.

# ఎస్ఎల్‌బీసీ వద్ద ఇంకా వీడని ఉత్కంఠ

(మొదటి తరువాయి)

చర్యలు చేపట్టే అవకాశం లేదని ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. బురద తొలగించే పనులను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్‌లు పర్యవేక్షిస్తున్నారు. సొరంగం నుంచి పెద్ద ఎత్తున బురద బయటకు తీస్తున్నారు. లోకో ట్రైన్ వెళ్లి రావడానికి గంట సమయం పడుతుంది. పెద్ద ఎత్తున కూలీలను ఉపయోగించి.. లోపల హిట్యాచి ద్వారా బురదను బయటికి తకలిస్తున్నారు. భారీ యంత్రం సహాయంతో వీటిని తీసి టిప్పర్‌లలో తరలిస్తున్నారు. ఈరోజు మొత్తం ఇదే కార్యక్రమం సాగుతుందని.. బురద తీసాక పరిస్థితిని అంచనా వేసి లోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకురావడం ఎలా అనేదానిపై ఒక ప్రణాళిక సిద్ధం చేస్తామని చెబుతున్నారు. ఒక వైపు బురద తొలగిస్తూనే మరో వైపు టీబీఎం మిషన్‌ను చిన్న చిన్న బాగాలుగా కట్ చేస్తున్నారు. ఈ భాగాలను కూడా వేరుచేసి బయటకు తీస్తున్నారు. ముందుగా రెండుకిలోమీటర్ల వద్ద బురదను క్లియర్ చేస్తున్నారు.

# ఐక్యత కోసం జరిగిన మహా యజ్ఞం

(మొదటి తరువాయి)

అంత సులువు కాదన్నారు. ఏర్పాట్ల విషయంలో భక్తులెవరైనా అసౌకర్యానికి గురైతే గనుక అందుకు క్షమించాలని కోరారు. 'ఐక్యత కోసం జరిగిన మహాయజ్ఞం దిగ్విజయంగా ముగిసింది. భారతీయ ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచింది. అంచనాలను మించి వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. భారత్ కొత్త శక్తితో ముందుకుసాగుతోందని, నవ భారత్‌ను నిర్మించే కొత్త శకం వచ్చిందని చెప్పేందుకు ఇదే నిదర్శనం అని అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని దేనితోనూ పోల్చలేం. త్రివేణి సంగమం నదీ తీరానికి అన్ని కోట్ల మంది ఎలా వచ్చారా? అని యావత్ ప్రపంచం ఆశ్చర్యపోతోంది. ఈ భక్తులెవరికీ అధికారిక ఆహ్వానాలు పంపలేదు. అయినా పవిత్ర సంగమంలో పుణ్యస్నానాల కోసం వారంతా తరలివచ్చారు. నదిలో స్నానమాచరించిన తర్వాత వారి ముఖాల్లో కన్పించిన సంతోషం, సంతృప్తి నేనెప్పటికీ మర్చిపోలేను. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు చాలామంది వ్యయప్రయాసలకోర్చి కుంభమేళాకు రావడం ఆనందంగా ఉందని మోదీ రాసుకొచ్చారు. ఈసందర్భంగా మహాకుంభమేళాను విజయవంతం చేసిన యూపీ ప్రభుత్వం, సహకరించిన ప్రయాగ్‌రాజ్ ప్రజలు, భక్తులకు మోదీ ధన్యవాదాలు తెలిపారు. 'ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహించడం అనేది అంత సులువు కాదని తెలుసు. మా పూజల్లో ఏదైనా లోపం ఉంటే క్షమించాలని ఆ గంగా, యమునా, సరస్వతి మాతలను ప్రార్థిస్తున్నా. భగవంతుని స్వరూపాలుగా భావించే భక్తులకు సేవ చేయడంలో ఏదైనా లోపం ఉంటే అందుకు ప్రజలు కూడా క్షమించాలని కోరుతున్నా' అని మోదీ రాసుకొచ్చారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు సాగిన మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. సామాన్య పౌరులతో పాటు పలువురు రాజకీయ, సినీ రంగాలకు చెందిన ప్రముఖులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఫిబ్రవరి 10, ప్రధాని మోదీ ఫిబ్రవరి 5న కుంభమేళాను సందర్శించి పుణ్యస్నానం చేశారు.

# ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో కాంగ్రెస్

(మొదటి తరువాయి)

మన నీటిని ఏపీ తరలించుకుపోతుంటే ప్రభుత్వం ఆపటం లేదన్నారు. రాష్ట్ర ప్రాజెక్టులను కేంద్ర బోర్డుకు అప్పగించేందుకు ఆనాడు భారాస ప్రభుత్వం అంగీకరించ లేదన్నారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తుంటే కాంగ్రెస్ సర్కారు నోరెత్తటం లేదు. కృష్ణా జలాలపై మేం నిలదీసిన తర్వాత కేఆర్‌ఎంబీ వద్దకు వెళ్లి ఫిర్యాదు చేశారు. రాష్ట్ర హక్కులను కాపాడటంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇదిలావుంటే బిఆర్‌ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున మందీమార్బలంతో టన్నెల్ వద్దకు రావడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అయితే ఆరు రోజుల తర్వాత తీసింది కేవలం ట్టటెడు మట్టి మాత్రమేనని హరీష్ రావు అన్నారు. 8 మంది ప్రాణాలు కాపాడటం పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా.. అన్నారు. కాంగ్రెస్ సర్కార్ అవినీతి, నిర్లక్ష్యంతో 15 నెలల్లోనే 4 ప్రాజెక్టులు కూలిపోయినయ్. ప్రమాద ఘటనలో చిక్కుకున్న 8 మంది కార్మికుల ప్రాణాలు కాపాడే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఆరు రోజులైనా ఇప్పటి వరకు సరైన డైరెక్షన్ లేదు. మంత్రులు పొద్దున వస్తున్నారు.. సాయంత్రం పోతున్నారు.. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ ఏమైనా టూరిస్ట్ ప్లేసా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇక ఉన్న ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఏపీ ప్రభుత్వం అక్రమంగా కృష్ణా జలాలు తరలించుకుపోతోంది. మన నీటిని ఏపీ తరలించుకుపోతుంటే ఈ ప్రభుత్వం ఆపడం లేదు.రాష్ట్ర హక్కులను కాపాడటంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఆయన వెంట మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, శ్రీనివాసగౌడ్, నిరంజన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రెండు మూడు నెలల్లో టన్నెల్ పనులు పునఃప్రారంభం

(మొదటి తరువాయి)

మాట్లాడటం విడ్డూరంగా ఎందని విమర్శించారు. మాజీ మంత్రి హరీష్‌రావు మాటలు పూర్తి అబద్దాలు, గొబెల్స్ ప్రచారమేనని విమర్శించారు. ఎస్ఎల్బీసీ ద్వారా 30 టీఎంసీలు గ్రావిటీ ద్వారా వస్తుంటే బీఆర్ఎస్ నేతలె పనులు వదిలిపెట్టి వెళ్లారని చెప్పారు. వాళ్లు సరైన పని చేసి ఉంటే తెలంగాణలో 30 టీఎంసీలు నీళ్లు వచ్చి మూడు నాలుగు లక్షల ఎకరాల నల్గొండ భూములు సాగులోకి వచ్చేవని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదాన్ని అందరికీ చూడటానికి అనుమతిస్తున్నామని చెప్పారు. వారి హయాంలో ఎన్ని ప్రమాదాలు జరిగినా ప్రతిపక్షంలో ఉన్న తమకు ఎలాంటి అనుమతులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. వాళ్ల హయాంలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చుపెట్టి నామమాత్రపు పనులు చేశారని మండిపడ్డారు. వాళ్ల హయాంలో నీటిపారుదుల శాఖను నిర్వీర్యం చేసిన ఘనత కేసీఆర్, హరీష్ రావులకు దక్కుతుందని చెప్పారు. తాము ప్రజాస్వామ్యతంగా పారదర్శకంగా ముందుకు పోతున్నామని చెప్పారు. వాళ్లు శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం బ్లాస్ట్ జరిగి.. 9 మంది చనిపోతే ఒక్కరూ కూడా ఎందుకు పరామర్శకు రాలేదని ప్రశ్నించారు. ఆరోజు రేవంత్ రెడ్డి వస్తుంటే కారులో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారని గుర్తుచేశారు. దేవాదులలో ఏడు మంది చనిపోతే.. ఆస్తిపంజరాలు ఐదేళ్ల తర్వాత దొరికాయని చెప్పారు. అప్పుడు హరీష్ రావు ఎప్పుడైనా ఆ విషయం గురించి మాట్లాడావా అని నిలదీశారు. ఎన్నో ప్రమాదాలు జరిగినప్పుడు వారి హయాంలో అడిగే నాథుడే లేరన్నారు. ఇక్కడికి వచ్చి పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మీరు జగన్‌తో కుమ్మక్కై ప్రగతిభవన్‌లో విందులు, వినోదాలు చేసుకుంటుంటే జగన్ కృష్ణానదిని దోచుకువెళ్లారని విమర్శించారు.. పాలమూరు రంగారెడ్డిలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ. 27,500 కోట్లు ఖర్చుపెట్టి ఒక ఎకరాకు కూడా నీరందించలేదని ధ్వజమెత్తారు. ఎస్ఎల్‌బీసీకి కరెంట్ కట్ చేస్తే డీ ఓటరింగ్ చేయలేక పనులు ఆగిపోయాయని చెప్పారు. అప్పుడు జగదీశ్ రెడ్డి మంత్రిగా ఉన్నాడు ఏమి చేశారని ప్రశ్నించారు.

## తెలుగు పంచాంగం 28/2025,శుక్రవారం



సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:38
సూర్యాస్తమయం: సాయంత్రం 6:18
తిథి:
శుక్ల పక్ష పాడ్యమి ?
ప్రారంభం: ఫిబ్రవరి 28 ఉదయం 6:14
ముగింపు: మార్చి 1 ఉదయం 3:16
నక్షత్రం:
శతభిషం ?
ప్రారంభం: ఫిబ్రవరి 27 మధ్యాహ్నం 3:43
ముగింపు: ఫిబ్రవరి 28 మధ్యాహ్నం 1:40
పూర్వాభాద్ర ?
ప్రారంభం: ఫిబ్రవరి 28 మధ్యాహ్నం 1:40 ?
ముగింపు: మార్చి 1 ఉదయం 11:22
శుభ సమయాలు:
అమృతకాలం: ఉదయం 7:05 నుండి 8:33 వరకు, మరుసటి రోజు ఉదయం 4:08 నుండి 5:35 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:05 నుండి 12:51 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: ఉదయం 11:01 నుండి మధ్యాహ్నం 12:28 వరకు
యమగండం: మధ్యాహ్నం 3:23 నుండి సాయంత్రం 4:51 వరకు
గుళిక కాలం: ఉదయం 8:06 నుండి 9:33 వరకు
దుర్ముహూర్తం: ఉదయం 8:58 నుండి 9:45 వరకు, మధ్యాహ్నం 12:51 నుండి 1:38 వరకు
వర్జ్యం: సాయంత్రం 7:27 నుండి 8:54 వరకు

# సమీక్ష సమావేశం నిర్వహించిన డాక్టర్ వి విజయలక్ష్మి డిప్యూటీ డీఎం & హెచ్ఓ


**షాద్ నగర్, ఫిబ్రవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్నగర్ డిప్యూటీ డిఎం హెచ్ ఓ ఆఫీసులో డాక్టర్ బి విజయలక్ష్మి ఆధ్వర్యంలో షాద్నగర్ డివిజన్ లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లోని వైద్య అధికారులకు, హెల్త్ సూపర్వైజర్లకు, డీఈఓ లకు మరియు ఏఎన్ఎం లకు సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో డాక్టర్ వి విజయలక్ష్మి ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యొక్క అచీవ్మెంట్ గురించి తెలియచేసి, గర్భవతులను ఎర్లీగా గుర్తి త్వరగా రిజిస్ట్రేషన్ చేయాలని ఏఎన్ఎం లకు తెలియజేశారు. ప్రతి గర్భవతిని ఆన్లైన్లో ఎంటర్ చేయాలని, ప్రతి గర్భవతికి ఈడిడి డేటు ( కాన్పు తేదీ ) తెలియజేయాలని చెప్పారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆసుపత్రి కాన్పులను పెంచాలని వైద్యాధికారులకు డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. పుట్టినప్పటినుంచి 2సంవత్సరములోని పిల్లలందరికీ వ్యాక్సిన్ లను తప్పకుండా వేయాలని ఏఎన్ఎం లకు తెలియజేశారు. గ్రామాలలోని 30 సంవత్సరములు దాటిన ప్రతి ఒక్కరికి బి.పి మరియు సుగర్ పరీక్షలను చేయాలని వైద్యాధికారులకు తెలియజేశారు. బి.పి మరియు షుగర్ పేషెంట్లకు ప్రతినెల మందులను అందజేయాలని ఏఎన్ఎం లకు చెప్పారు. ఈసంజీవిని మరియు ఆన్లైన్ డాటాను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని డీఈఓ లకు తెలియజేశారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల హెల్త్ సూపర్వైజర్లు మంత్లీ రిపోర్టులను వెంటనే జిల్లాకు పంపవాలని తెలియజేశారు.
హెల్త్ ఎడ్యుకేటెర్ జె శ్రీనివాసులు ఏఎన్ఎం లకు వడదెబ్బ గురించి ఈ క్రింది విధంగా తెలియచేశారు.



**వడదెబ్బ -నివారణ**
**వడదెబ్బ లక్షణాలు**
1). శరీర ఉష్ణోగ్రత పెరిగినప్పటికీ చమటలు పట్టకపోవడం
2). అధిక దాహం వేయడం
3). వడదెబ్బకు ఫిట్స్ రావడం లేదా పాక్షిక అపస్మారక స్థితిలోకి వెళ్లడం
4). మగతగా అనిపించడం లేదా తల తిరగడం.
**నివారణ చర్యలు**
1). రోజు 10 గ్లాసుల కన్నా ఎక్కువ నీరు తాగాలి.
2). బయటకు వెళ్లేటప్పుడు గొడుగు లేదా క్యాపు వదలైన లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలి.
3). వీలైనంతవరకు ప్రత్యక్ష సూర్యరశ్మికి గురికాకుండా కాపాడుకోవాలి.
4). చల్లని నీటితో స్నానం చేయాలి.
**ప్రథమ చికిత్స**
1). వడదెబ్బకి గురైన వ్యక్తిని ప్రత్యక్ష సూర్యరశ్మి నుండి నీడ ఉన్న చల్లని ప్రాంతానికి తరించాలి
). తలను నీటితో తడిపిన గుడ్డతో కప్పాలి
3). మగతగా లేకపోతే నీరు, లేదా ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని త్రాగించాలి. అని హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ అమృత జోసెఫ్, డాక్టర్ హరికిషన్, డాక్టర్ స్రవంతి, డాక్టర్ రాఘవేందర్, డాక్టర్ నికిత, డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్ జె శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్లు, డీఈవోలు మరియు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చిన చిన్నారెడ్డి


-మార్చి 2న వనపర్తిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన



**వనపర్తి,ఫిబ్రవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి జిల్లా సహా వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని వారి నివాసంలో గురువారం కలిసి వినతి పత్రాన్ని అందజేసిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అందజేసిన వినతి పత్రాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే వాటిపై నిర్ణయం తీసుకుంటానని చిన్నారెడ్డికి హామీనిచ్చారు మార్చి 2 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమలరేవంత్ రెడ్డి వనపర్తిలో పర్యటించనున్నట్లు జిల్లెల చిన్నారెడ్డితెలిపారు. ఈ సందర్భంగా వనపర్తిలో తనతోపాటు విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం కానున్నారని, ఆ తరువాత వనపర్తి జిల్లాలో పలు ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనల కార్యక్రమాలలో పాల్గొని అనంతరం జరిగే భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతారని జిల్లెల చిన్నారెడ్డి వివరించారు.

## రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

-ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన మీరాసిపల్లి రైతులు



**కొత్తకోట,ఫిబ్రవరి 27( నీలగిరి ఎక్స్ ప్రెస్):**



ఒక రైతు బిడ్డగారైతు కష్టాలు తెలిసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చాలామంది రైతులు యాసంగి పంట పెద్ద ఎత్తున వరి సాగు వేయడం చూసి, రైతులు నీటి కష్టాలు పడకూడదని ఉద్దేశంతో, ముఖ్యంగా తన నియోజకవర్గంలోని రైతులు నీటి కోసం ఇబ్బంది పడకుండా ఉండాలని, గత కొన్ని రోజుల క్రితం తన నేతృత్వంలో, మంత్రులు ఎమ్మెల్యే తో ఒక బృందంగా ఏర్పడి, కర్ణాటక ముఖ్యమంత్రి దృష్టికి తమ రైతులు వేసిన పంటల గురించి వివరించి, నారాయణపూర్ నుండి జూరాలకు, ఐదు టీఎంసీ నీటిని విడుదల చేయాలని కర్ణాటక ముఖ్యమంత్రిని కోరడం జరిగింది, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి మాట ఇవ్వడం జరిగింది, నేడు ఇచ్చిన మాట ప్రకారం నారాయణపూర్ నుండి జూరాలకు నీటి విడుదల చేయడంతో. భీమా ఫేస్ వన్, ఫేస్ టు ద్వారా పంట పొలాలకు నీరు చేరడంతో పెద్ద ఎత్తున రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం,సమన్వయ లోపంతో ప్రమాదంలో కార్మికుల ప్రాణాలు

-మంత్రులకు పర్యాటక కేంద్రంగా మారిన టన్నెల్
-ఎస్ ఎల్ బి సి టన్నెల్ సందర్శనకు అనుమతి నిరాకరణ రోడ్డుపై మాజీ మంత్రులు
-మాజీ మంత్రి సింగిరెడ్డినిరంజన్ రెడ్డి

**వనపర్తి,ఫిబ్రవరి 27( నీలగిరి ఎక్స్ప్రెస్)**
ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ప్రమాద స్థలిని పరిశీలించడానికి వెళ్లిన బి.ఆర్.ఎస్ బృందాన్ని అడ్డుకోవడంతో హరీష్ రావు,నిరంజన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,డాక్టర్. లక్ష్మారెడ్డి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం,సమన్వయ లోపంతో అమాయకులైన 8మంది కార్మికుల ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయని వారి పట్ల కుటుంబ సభ్యులు,ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం మాత్రం మీన మేషాలు లెక్కిస్తూ నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు కార్మికులు టన్నెల్ లో చిక్కుకొని 6రోజులు గడుస్తున్న సహాయక చర్యలు ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడాని నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. సహాయక చర్యల కోసం ఎన్.డి.ఆర్.ఎఫ్,రైల్వే,సింగరేణి,నేవి బృందాలు అక్కడికి చేరుకున్న వాటిని సమన్వయం చేసే తెలివి తేటలు,సామర్థ్యం ప్రభుత్వంతో లేకపోవడంతో ఆ బృందాలు నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నాయని అన్నారు. ఉత్తమ కుమార్ మాటలు సిగ్గుచేటు.తమ నిస్సహాయతను బి.ఆర్.ఎస్ పార్టీపై ఉత్తమ్ తెలపడాని నిరంజన్ రెడ్డి ఖండించారు. ఎస్.ఎల్.బి.సి టన్నెల్ పనులు బి.ఆర్.ఎస్ చేపట్టలేదని మంత్రి వ్యాఖ్యనిచడాని నిరంజన్ రెడ్డి ఖండిస్తూ కాంగ్రెస్ పాలనలో 3300మీటర్లు తవ్వితే మా హయాములో కరోన వచ్చిన 3600మీటర్ల టన్నెల్ సమర్థవంతంగా కె.సి.ఆర్ త్రవించారని అన్నారు. మంత్రులు రోజు ఉదయం,సాయంత్రం అక్కడికి వచ్చి కేవలం ప్రెస్ మీట్లకు హాజరై ఒక పర్యాటక కేంద్రానికి వచ్చినట్లు రావడాని నిరంజన్ రెడ్డి ఖండించారు.సహాయక బృందాలను అభినందించిన నిరంజన్ రెడ్డి. కార్మికుల ప్రాణాలు కాపాడడానికి నిరంతరం కృషి చేస్తున్నఎన్.డి.ఆర్.ఎఫ్,రైల్వే,నేవి,సింగరేణి బృందాలను వారు చేపడుతున్న చర్యలను నిరంజన్ రెడ్డి అభినందించారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసి ప్రాణాలు కాపాడాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.



# గుండాలలో విద్యార్థిని వెతకటానికి రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

-సహాయక చర్యలు ముమ్మరం
- సంఘటనా స్థలాన్ని సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**వెల్దండ, ఫిబ్రవరి 27 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలోని గుండాల గ్రామంలో మహాశివరాత్రి పండుగ రోజున, జెపి నగర్ గురుకుల పాఠశాల విద్యార్థి ఉమేష్ గల్లంతవడం తీవ్ర ఆందోళన కలిగించింది. విద్యార్థి గల్లంతైన విషయం తెలిసిన తర్వాత, ఎన్డిఆర్ఎఫ్ బృందాలు గాలింపు చర్యలు చేపట్టారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరియు ఇతర



ప్రతినిధులు గల్లంతైన విద్యార్థి ఉమేష్ తల్లిదండ్రులను పరామర్శించారు. విద్యార్థి గల్లంతైన ఘటనపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, "విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం చేయడానికి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇస్తున్నాను," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ



ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ ఎంపీపీ పుట్ట రామ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్ గౌడ్, ముక్తాల శేఖర్, మాజీ ఎంపీటీసీలు లింగం నిరంజన్, చంద్రమోహన్ రెడ్డి, చల్ల మధుసూదన్ రెడ్డి, జంగిల్ ప్రసాద్, రవికుమార్, వెంకట్, శీను, నాగేష్, శేఖర్, పిల్లి శీను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కేసీఆర్ ప్రభుత్వం

-25కి. మీ ఎస్ఎల్బీసీ టన్నెల్ సొరంగం పనులు పూర్తి చేసింది కాంగ్రెస్
-10ఏండ్లలో కేవలం 10 కి. మీ సొరంగం పనులు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం
-రూ.8లక్షలు కోట్లు అప్పు చేసిన కేసీఆర్.. ఈ ప్రాజెక్టు పనులు ఎందుకు పూర్తి చేయలేదు?
-ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 30లక్షలు ఎకరాల ఆయకట్టుకు సాగునీరు
-కేసీఆర్ ఏనాడైన అంబేద్కర్ కు పూలమాల వేశాడా?
-మార్చి 2న వనపర్తి నియోజకవర్గంలో రూ.721 కోట్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి శ్రీకారం
-మంత్రి. జూపల్లి కృష్ణా రావు
-ఆరు గ్యారంటీల్లో 5గ్యారంటీలు అమలు చేసిన ప్రభుత్వం:ఎంపీ. మల్లు రవి
-14 నెలల కాలంలో వనపర్తిలో రూ.397 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు:వనపర్తి ఎమ్మెల్యే. మేఘారెడ్డి



**వనపర్తి,ఫిబ్రవరి 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచెత్తడంతో, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజలకు అన్ని పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర అబ్కారి, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డితో కలిసి ఆయన మీడియా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి. జూపల్లి మాట్లాడుతూ మార్చి 2న వనపర్తి నియోజకవర్గంలో రూ.721 కోట్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేయనున్నారని అన్నారు.వైఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయంలో శ్రీశైలం ఎస్ఎల్బీసీ టన్నెల్ సొరంగ%శీ% పనులు 2006లో ప్రారంభించడం జరిగిందని,దాదాపు 44కి. మీ సొరంగం పనులకు గాను..25కి.మీ పనులు కాంగ్రెస్ హయాంలోనే పూర్తి కావడం జరిగిందన్నారు. 10ఏండ్ల కేసీఆర్ పాలనలో 11కి. మీ మాత్రమే సొరంగం పనులు పూర్తి చేశారని..రూ. 8లక్షల కోట్లు అప్పులు చేసి కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టుల్లో సొరంగం పనులు పూర్తి చేసిన కేసీఆర్.. ఈ పనులు ఎందుకు చేయలేదని జూపల్లి ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 3లక్షలకు ఎకరాలకు సాగునీరు అందుతుందని, కాంగ్రెస్ కు పేరు వస్తుందనే ఈ పనులు కేసీఆర్ చేపట్టలేదని విమర్శించారు.తక్కువ ఖర్చుతో ఎలాంటి విద్యుత్ సమస్య లేకుండా సాగునీరు అందించే అవకాశం ఉంటుందని, సమస్యను పరిష్కరించే దిశగా సీఎం. రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. మాజి మంత్రి. హరీష్ రావు శ్రీశైలం సొరంగం సందర్శించి ,ప్రమాదంలో చనిపోయిన సీఎం. రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదని అనడం సిగ్గు చేటన్నారు. గత ప్రభుత్వ హయంలో కాళేశ్వరం, పాలమూరు - రంగారెడ్డి, శ్రీశైలం పవర్ హౌస్ లో చనిపోతే కేసీఆర్ ఏనాడైన సందర్శించారా అని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు గురించి ప్రశ్నించే అర్హత కేసీఆర్, హరీష్ రావు , ఇతర బిఆర్ఎస్ నేతలకు లేదన్నారు.ప్రమాద ఘటనకు సంబంధించి బాధితులను కాపాడడం కోసం నేవీ, ఎన్డీఆర్ఎఫ్ సహా 11 సంస్థలను రప్పించి బాధితులను కాపాడే ప్రయత్నం జరుగుతోందన్నారు.టన్నెల్ లో 11.8 కిలోమీటర్ల లోనికి తాను కూడా వెళ్లానని, అక్కడ భయానక పరిస్థితి నెలకొందన్నారు. దేశంలోని వివిధ సంస్థల ద్వారా నిష్ణాతులను పిలిపించి సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. సీఎం ఘటన స్థలికి రాకపోయినప్పటికీ ప్రతి రోజూ సహాయ కార్యక్రమాలపై సమీక్షిస్తున్నారన్నారు.గత పదేళ్ల కాలంలో కేసీఆర్ ఏనాడైన అంబేద్కర్ కు పూల మాల వేశాడా అని ప్రశ్నించారు.వనపర్తిలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు.మొదటిసారి సీఎం రేవంత్ రెడ్డి వనపర్తికి రాబోతున్నారని, తాను చదివిన పాఠశాల అభివృద్ధి సహా రూ.721 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి 14 నెలల్లో విద్యా, వైద్య, క్రీడల పరంగా సుమారు రూ.1000 కోట్ల అభివృద్ధి పనులను వనపర్తికి తెప్పించగలిగారన్నారు. జాబ్ మేళా, రుణమేళా, స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలు చేస్తున్నారని, సుమారు వెయ్యి మంది స్థానికులకు ఉద్యోగాలు కల్పించే పని చేస్తున్నారన్నారు. మొదటి సారి శాసనసభ్యులు అయినప్పటికీ నిత్యం ప్రజలతో ఉంటూ ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నారన్నారని మంత్రి. జూపల్లి కొనియాడారు.బి

**వెయ్యి మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు అవకాశాలు :ఎంపీ. మల్లు రవి**

ప్రభుత్వం అమలు చేసిన 6గ్యారంటీలో 5గ్యారంటీలు అమలు చేయడం జరిగిందని.. వనపర్తిలో జాబ్ మేళా, రుణమేళా, స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలతో సుమారు వెయ్యి మంది స్థానికులకు ఉద్యోగాలు కల్పించే పని చేస్తున్నామని ఎంపీ మల్లు రవి అన్నారు.సీఎం వనపర్తిలో చదువుకున్న నేపథ్యంలో, ఆయనకు ఇక్కడి ప్రాంతంలో మంచి అనుబంధం ఉన్న కారణంగా వనపర్తి అసెంబ్లీ అభివృద్ధి కోసం రూ.721 కోట్లతో శంకుస్థాపనలు చేయబోతున్నారన్నారు. సీఎం రేవంత్ ఆయనతో చదువుకున్న వారందరితో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొననున్నారన్నారు. ఆయన ఇక్కడి ఉన్నప్పుడు పార్వతమ్మ అనే వారి ఇంట్లో ఉండి చదువుకున్నారని, వారి ఇంటికి కూడా సీఎం రాబోతున్నారన్నారని మల్లు రవి అన్నారు.

**తాను చదువుకున్న ఊరికి తొలిసారి రానున్న సీఎం. రేవంత్ రెడ్డి :ఎమ్మెల్యే. మేఘా రెడ్డి**

బిఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ సీఎం గా పదవి చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి తాను చదువుకున్న ఊరికి తొలిసారి రానున్నారని తెలిపారు.14 నెలల కాలంలో వనపర్తిలో రూ.397 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించారన్నారు.మార్చి 2 తేదీన రూ.721 కోట్లకు సంబంధించి శంకుస్థాపనలుచేయబోతున్నారని చెప్పారు. వనపర్తిలో వెంకటేశ్వర స్వామి టెంపుల్ అభివృద్ధికి రూ.1 కోటితో శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.257 కోట్లతో హాస్పిటల్ నిర్మాణానికి,రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. రూ.60 కోట్లతో తాను చదువుకున్న జడ్పీ స్కూల్,జూనియర్ కళశాల అభివృద్ధి కి శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.22 కోట్లతో ఐటీ టవర్ కు, రూ. 81 కోట్లతో కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి, రాజనగరం నుంచి పెద్దమందడి రోడ్డుకు రూ.40 కోట్లతో శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు.సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డిసిసి రాజేంద్రప్రసాద్, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
మమ్మల్ని సంప్రదించడానికి:
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.
మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!


## కడ్తాలలో మాజీ మంత్రి హరీష్ రావుకు ఘన స్వాగతం



**కడ్తాల్, ఫిబ్రవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఎస్ ఎల్ బీసీ సొరంగంలో టన్నెల్ నిర్మాణ సమయంలో సొరంగ మార్గంలో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికుల కుటుంబాలను పరామర్శించడంతోపాటు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీ తరపున జరిగిన సంఘటన వివరాలు తెలుసుకుని అక్కడ రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్న బృందాలకు పలు సూచనలు సలహాలు అందించడంతోపాటు... ప్రభుత్వం అందిస్తున్న సహాయక చర్యలు ప్రత్యక్షంగా పరిశీలించేందుకు వెళ్తున్న మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు కడ్తాల్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్, ఉపసర్పంచ్ రామకృష్ణ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. హరీష్ రావుకు స్వాగతం పలికిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## అధికారం ఉన్నప్పుడు కవితకు కురవి వీరభద్ర స్వామి గుర్తు రాలేదా

-చిన్నగూడూరు కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు జంపాల శోభ.



**మహబుబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** నాడు బిఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అంతకుముందు ఏ నాడు కొరవి వీరభద్రు స్వామిని కవిత దర్శించుకోలేదని, చిన్నగుడురు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు జంపాల శోభ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయం చేయడం కోసమే కవిత వచ్చి కురవి వీరభద్ర స్వామి ని దర్శనం చేసుకుందని గతంలో బిఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మహిళల్ని, ప్రజల్ని ,రైతుల్ని నిరుద్యోగులను పట్టించుకోని కవిత ఇప్పుడు చిలక పలుకులు పలుకుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం వచ్చాక మహిళల కోసం రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక మహిళలకి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ 500 రూపాయలకే సిలిండర్ ఇస్తూ మహిళలను కోటీశ్వరులు చేయాలని దృఢ సంకల్పంతో మొదటి దశలో 1000 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు ఏర్పాట్లు చేశారన్నారు.ఆడబిడ్డల భద్రత కోసం టి- సేఫ్ యాప్ తయారు చేశారని గుర్తు చేశారు.మహిళా సంఘాల ద్వారా మహిళల కోసం మొదటి దశలో 150 ఎలక్ట్రికల్ బస్సులు కొనుగోలు చేశారన్నారు.మహిళా సంఘాల బలోపేతానికి ఇందిరా మహిళా శక్తి ద్వారా సంచార చేపల విక్రయాల కేంద్రాలను ఏర్పాటు చేశారు. రైతుల కోసం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి ఎకరాకి 12,000 రైతు భరోసా ఇచ్చి సన్నాలకి క్వింటాలు 5 రూపాయలు బోనస్ ఇచ్చి భూమిలేని పేద రైతులకు రైతు ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12 వేల రూపాయలు ప్రజా ప్రభుత్వం ఇస్తుంది. కనీవిని ఎరగని రీతిలో 66.70 లక్షల ఎకరాల్లో వరి సాగు చేసి దేశంలోనే ప్రథమ స్థానంలో తెలంగాణ నిలిచిందన్నారు.కృష్ణా జలాల్లో 811 టిఎంసిలకి 299 టీఎంసీలకు సంతకం పెట్టింది. కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. కెసిఆర్ పరిపాలన నియంత పరిపాలన అని రేవంత్ రెడ్డి పరిపాలన ప్రజా పరిపాలనని జంపాల శోభ మాట్లాడడం జరిగింది.

## దేవాలయ నిర్వాహకుల నిర్లక్ష్యం -దళిత విద్యార్థి గల్లంతు



**వెల్దండ, ఫిబ్రవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామంలో జరిగిన విషాదకర ఘటనలో ఒక దళిత విద్యార్థి ఉమేష్ గల్లంతయ్యాడు. ఈ ఘటనకు దేవాలయ కమిటీ నిర్వాహకులు మరియు పోలీసుల నిర్లక్ష్యమే కారణమని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆదోజు శ్రీనివాస్ ఆచారి ఆరోపించారు.
శ్రీనివాస్ ఆచారి మాట్లాడుతూ, లోతుగా ఉన్న ప్రదేశంలో హెచ్చరిక బోర్డులు లేకపోవడం వల్ల ఉమేష్ జారి పడి గల్లంతయ్యాడని పేర్కొన్నారు. ఆయన అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపారు. "జారిపోతున్న సమయంలో పోలీసులు ఎక్కడ ఉన్నారు? వారు ఏమి చేస్తున్నారు?" అని ఆయన ప్రశ్నించారు. "పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని ఉంటే ఇలాంటి సంఘటనలు జరగేవి కావు" అని ఆయన అన్నారు. దేవాలయం మరియు పోలీసుల నిర్లక్ష్యం వల్ల ఈ ఘటన జరిగినందున బాధ్యులు బాధ్యత వహించి ఉమేష్ కుటుంబానికి న్యాయం చేయాలని శ్రీనివాస్ ఆచారి డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ, "దేవాలయ కమిటీ మరియు పోలీసులు ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారు. వారు బాధ్యత వహించాల్సి ఉంటుంది" అని చెప్పారు.

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

**వరంగల్ ప్రతినిధి, 27ఫిబ్రవరి, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** :వరంగల్ పట్టణంలోని ఇస్లామీయ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని వరంగల్ సెంట్రల్ డిసిపి షేక్ సలిమా తో కలిసి వరంగల్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ సరళిపై ప్రిసైడింగ్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల గుర్తింపు కార్డు పరిశీలించి లోపలికి అనుమతించాలని అన్నారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట వరంగల్ సెంట్రల్ డిసిపి షేక్ సలిమా తదితరులు ఉన్నారు.

## కమనీయం శివపార్వతుల కల్యాణం





**కడ్తాల్, ఫిబ్రవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మైసిగండి శివాలయ రామాలయం దేవస్థానంలో శివరాత్రిని పురస్కరించుకొని భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది. అభిషేకాలతో భక్తులు పరమశివుడిని కొలిచి తరించారు. శివపార్వతుల కళ్యాణోత్సవం సందర్భంగా శివాలయం రామాలయంలో ఉన్న స్వామి వారి మూల విగ్రహాలకు ఆలయ ఫౌండర్ ట్రస్టీ శిరోలి వంతునాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి డప్పు వాయిధ్యాల మధ్య భజన పరులు ఉత్సవ మూర్తులను ఊరేగించారు. ఉత్సవ మూర్తులకు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికి ఏర్పాటు చేసిన పచ్చని తోరణంలో స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ఆలయ అర్చకులు కళ్యాణ వేడుకలు కన్నుల పండువగా కమనీయంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు కళ్యాణ వేడుకలు తిలకించి పావన పుణ్యులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ శిరోలి పంతు నాయక్, ఆలయ ఈఓ స్నేహల, తహసీల్దార్ జ్యోతి, అరుణ్, ఆర్.పి.భాస్కర్, ఆలయ అర్చకులు మాధారం యాదగిరి, అమూల్య పతి, భాను ప్రకాష్ శర్మ, సంతోష్, నాగేందర్ శర్మ, ఆలయ ఉద్యోగులు చంద్రయ్య, కృష్ణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## 'డయల్ యువర్ డీఎం' - ప్రయాణికుల సలహాల కోసం ప్రత్యేక కార్యక్రమం

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఆర్టీసీ బస్సులే ప్రయాణికుల సురక్షితమైన ప్రయాణానికి ఉత్తమమని ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ పేర్కొన్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు, శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. సందర్భం డిపో పరిసర గ్రామాల ప్రజలు మరియు ప్రయాణికులు తమ సూచనలు, సలహాలు 99592 26141 నంబర్‌కు తెలియజేయాలనని మేనేజర్ విజ్ఞప్తి చేశారు.

## నంది వనపర్తి లో శివపార్వతుల కళ్యాణం



**యాచారం,ఫిబ్రవరి 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో ఉన్న సిద్దేశ్వర ఆలయంలో బిలకంటి శేఖర్ రెడ్డి అర్చన ఆధ్వర్యంలో యజ్ఞం , శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేసేవారు . భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## అన్నదానం బృహత్తర కార్యక్రమం

**- మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు**



**యాచారం,ఫిబ్రవరి 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా రెండో రోజు నంది వనపర్తి గ్రామంలోని నందీశ్వర మహక్షేత్రం రెండో రోజు జాతర కొనసాగింది. భక్తులు ఆలయంలో కొలువు దీరిన మహానంది మహాలింగం , అమ్మవారిని దర్శించేసుకున్నారు అనంతరం నందీశ్వర మండపంలో యాచారం మండల మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 30 సంవత్సరాల 1995 నుంచి అన్నదాన కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. స్వామివారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.
పండుగల సమయంలో ఉత్సవాలు సమయంలో అన్నదానం చేయడం అనేది హిందువుల సంప్రదాయంగా వస్తుందని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా పుణ్యఫలం సిద్దిస్తుందని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో యాచారం మండలంలోని భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**రాయపర్తి,ఫిబ్రవరి 27, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన జక్కుల గణేష్ తాత జక్కుల కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.గురువారం బాధిత కుటుంబాన్ని పైనిర్ సీడ్ ఆర్గనైజర్ ఈదులకంటి మహిపాల్ రెడ్డి పరామర్శించి, 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో పరుపాటి రాజేందర్ రెడ్డి,సంది మహేందర్ రెడ్డి, బైరి రమేష్, దుండి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రంలో ఎన్నికల సరళిని పర్యవేక్షించిన తహసీల్దార్ విజయ్ సాగర్




**వర్ధన్నపేట ప్రతినిధి ,27ఫిబ్రవరి, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాన్ని వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్ సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.గురువారం జరిగిన నల్గొండ, ఖమ్మం,వరంగల్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో భాగంగా వర్ధన్నపేట మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ విజయ్ సాగర్,వర్ధన్నపేట ఎస్ఐ మెరుగు రాజు లు సందర్శించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలోని బూత్ లను సందర్శించి ఎన్నికల సరళిని పర్యవేక్షించి ఎలాంటి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య పోలింగ్ నిర్వహించి ఓటర్లకు ప్రశాంత వాతావరణం కల్పించారు.

## విద్యుదాఘాతంతో రైతు దుర్మరణం

**వర్ధన్నపేట ప్రతినిధి ,27ఫిబ్రవరి, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



విద్యుదాఘాతంతో రైతు దుర్మరణం చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వర్ధన్నపేట మండలంలోని ల్యాబర్తి గ్రామానికి చెందిన బల్గురి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.ల్యాబర్తి గ్రామంలో అతనికి 2.5 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నందున,వ్యవసాయ భూమిలో వరికి ఎరువులు వేయడానికి హైదరాబాద్ నుండి మంగళవారం రోజున ల్యాబర్తి గ్రామానికి వచ్చాడు.అతని పొలానికి నీరు పెట్టడానికి,ఎరువులు వేయడానికి గురువారం ఉదయం ఆరు గంటల సమయంలో మోటారు పెట్టగా కరెంట్ షాక్ తగిలి కింద పడిపోయి మరణించి ఉండగా పక్కన వ్యవసాయ భూమి గల రైతు నీళ్లు పెట్టడానికి వచ్చి గమనించి మృతుడి కుటుంబ సభ్యులకు తెలియజేసినట్లు తెలిపారు.విషయం తెలుసుకొన్న వర్ధన్నపేట ఎస్ఐ చందర్ ఘటనా స్థలానికి చేరుకొని పంచనామా చేసి పోస్టు మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## చెట్టు = అమ్మ
## చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## టన్నెల్ ఘటనపై బిఆర్ఎస్ పై కాంగ్రెస్ నేతల విమర్శలు

**కల్వకుర్తి, ఫిబ్రవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కల్వకుర్తి పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఎల్‌బిసి టన్నెల్ దగ్గరికి బిఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం వెళుతున్నారని విమర్శించారు. సలహాల కోసం వెళ్లాలంటే మీ పార్టీలో ముఖ్య నాయకులు మాత్రమే వెళ్లి ఇవ్వవచ్చని, ఆర్భాటాలతో వెళ్ళవలసిన అవసరం లేదని అన్నారు. విజయ్ కుమార్ రెడ్డి, "ఇప్పటికైనా మీరు ప్రభుత్వం పైన దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి. విమర్శలు మానుకొని సలహాలు, సూచనలు చేయండి. ఎస్-ఎల్‌బిసి టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిది మందిని రక్షించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో నిజాయితీగా పనిచేస్తోంది," అని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణాల్లో టన్నెల్‌లు తవ్వకాల్లో ప్రమాదాలు విపత్తులు అనుకోకుండా జరుగుతూనే ఉంటాయని, ఈ సంఘటనను ఆసరాగా చేసుకుని బిఆర్ఎస్ నేతలు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు రాలేదని కేటీఆర్ విమర్శించడం విడ్డూరంగా ఉందని, మంత్రులు 24 గంటలు అక్కడే ఉండి నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. "సీఎం రావడం వల్ల సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతుందని ఉద్దేశంతో రావడం లేదు. ముఖ్యమంత్రి ఈ సంఘటనపై ఎప్పటికప్పుడు




సమాచారం తెలుసుకుంటూనే ఉన్నారు. టన్నెల్ వద్ద గత నాలుగు రోజులుగా పది ఏజెన్సీలు పనిచేస్తున్నాయి. ఎన్‌డిఆర్ఎఫ్, నేషనల్ రిమోట్ సేవింగ్ ఏజెన్సీ, సర్వే ఆఫ్ ఇండియా, ఇండియన్ ఆర్మీ, నేవీ మర్కోస్ కమాండోస్, ర్యాట్ హోల్ మైనర్స్, నేషనల్ హైవే డిజాస్టర్ కార్పొరేషన్, హైడ్రా మరియు ఇతర ప్రైవేట్ కంపెనీలు ఇందులో భాగస్వాములు," అని వివరించారు. 'కాలేశ్వరం టన్నెల్‌లో ఏడుగురు చనిపోయినప్పుడు, కరోనా సమయములో శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్ కేంద్రంలో 9 మంది చనిపోయినప్పుడు మేము బిఆర్ఎస్ తరహాలో దిగజారుడు రాజకీయాలు చేయలేదు. కాలేశ్వరం ప్రాజెక్టు కట్టాక మూడేళ్ల తరువాత కూలిపోవడంతోనే మేము విమర్శలు చేశాము. కనుక బిఆర్ఎస్ నాయకులు మేకపోతు గాంభీరాన్ని ప్రదర్శించడం సరికాదు," అని కాయితి విజయ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి టౌన్ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చంద్రకాంత్ రెడ్డి, రాహుల్ గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లప్పగుట్ట బ్రహ్మోత్సవాల్లో అన్నదానం

**తలకొండపల్లి, ఫిబ్రవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో మల్లప్ప గుట్ట మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మల్లప్ప గుట్ట సమీపంలో చుక్కాపూర్ గ్రామానికి చెందిన జక్కు శ్యామల నారాయణరెడ్డి దంపతులు మరియు వారి కుమారులు ఉచితంగా అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్, ఆమనగల్ ఎస్సై వెంకటేష్ తో కలిసి అన్నదాన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా, అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, "అడవి ప్రాంతంలో ఉన్న ఈ



మల్లప్ప గుట్ట దేవాలయంలో ఉచిత అన్నదానం ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయం. గత పది సంవత్సరాలుగా దేవాలయ సమీపంలో తాగునీరు మరియు సుమారు 20 సంవత్సరాలుగా అన్నదానాన్ని అందిస్తున్నారు. భగవంతుడు వారిని ఆశీర్వదించినందుకు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నారు," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జక్కు జగత్ రెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కొండల్ రెడ్డి, తలకొండపల్లి మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ అంజయ్య గుప్తా, చుక్కాపూర్ మాజీ ఎంపీటీసీ యాదయ్య, ఖానాపూర్ యాదయ్య గౌడ్, తుమ్మ నరసింహ, యాదగిరి, జనార్ధన్ రెడ్డి, జగదీష్ గుప్తా, రాజలింగం, రాజేశ్వర్ రెడ్డి, కుమార్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రకుమార్, రాకేష్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

# ఎయిర్‌టెల్-టాటా ప్లే విలీనం?

**-డీటీహెచ్ వ్యాపారాన్ని ఏకం చేసే దిశగా చర్చలు**

భారతీ ఎయిర్‌టెల్ తమ డీటీహెచ్ వ్యాపారాన్ని విలీనం చేసే దిశగా వెళ్తున్నది. టాటా ప్లేతో భారతీ టెలీమీడియా ఆధ్వర్యంలోని ఎయిర్‌టెల్ డిజిటల్ టీవీని షేర్ల మార్పిడి డీల్ ద్వారా కలపాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది. ఇక టాటా ప్లే వ్యాపార కార్యకలాపాలు సైతం ఒత్తిడిలోనే ఉండగా, అందుకే ఈ ఒప్పందం అనంతరం ఏర్పడబోయే కొత్త సంస్థలో ఎయిర్‌టెల్‌కు 52-55 శాతం వాటా, టాటా ప్లే భాగస్వాములైన టాటా సన్స్, వాల్ట్ డిస్నీలకు 45-48 శాతం వాటా ఉంటుందని సమాచారం కాగా, ఈ డీల్ తమ టెలికం, బ్రాడ్‌బ్యాండ్, డీటీహెచ్‌ల వ్యాపారాల వృద్ధికి దోహదం చేస్తుందని ఎయిర్‌టెల్ బలంగా నమ్ముతున్నది. మొత్తానికి ఇటీవలే రిలయన్స్, డిస్నీ స్టార్ ఇండియా-వయకామ్18 విలీనమై దేశీయ అతిపెద్ద మీడియా కంపెనీ జియోస్టార్‌ను తెచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎయిర్‌టెల్ డిజిటల్ టీవీ, టాటా ప్లే విలీనం ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది. ఇది కుదిరితే భారతీయ డీటీహెచ్ రంగంలో మరో భారీ విలీనం చోటు చేసుకోవడం ఖాయమనే చెప్పాలి.




## ఒత్తిడిలో డీటీహెచ్

మొన్నటిదాకా ఓ వెలుగు వెలిగిన డైరెక్ట్ టు హెూమ్ (డీటీహెచ్) వ్యాపారం ఇప్పుడు మసకబారిపోయింది. ఇందుకు కారణం ఓటీటీ (ఓవర్-ది-టాప్) ట్రెండ్ పెరిగిపోవడమే. నానాటికీ పెరుగుతున్న స్మార్ట్‌టీవీల అమ్మకాలకు తగ్గట్టుగా బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్లు, ఓటీటీ సబ్‌స్క్రిప్షన్లూ పెరిగిపోతున్నాయి. దీంతో సంప్రదాయ డీటీహెచ్ సేవలకు పెద్దగా గిరాకీ లేకుండాపోయింది. ఇంటర్నెట్ ప్యాకేజీలోనే ఆయా ఓటీటీల సబ్‌స్క్రిప్షన్ కలగలసి రావ డం, డీటీహెచ్ ప్లాన్లతో పోల్చితే ధరలు తక్కువగా ఉండటంతో అంతా బ్రాడ్‌బ్యాండ్ వైపే మొగ్గు చూపుతున్నారు. కొత్తగా విడుదలైన సినిమాలు థియేటర్‌ల నుంచి నేరుగా ఓటీటీల్లోకి వస్తుండటం, వీటికి వెబ్‌సిరీస్‌లు కూడా జోడవడంతో ఎంటర్‌టైన్‌మెంట్‌కు కొదవే లేకుండా పోయింది. పైగా నచ్చిన టెలివిజన్ చానళ్లనూ చూసుకునే వెసులుబాటు ఉండటంతో అంతా డీటీహెచ్‌లకు గుడ్‌బై చెప్పి బ్రాడ్‌బ్యాండ్‌కే జై కొడుతున్నారు. గత కొన్నేండ్లలో దేశవ్యాప్తంగా 12 కోట్ల నుంచి 6 కోట్లకు డీటీహెచ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య తగ్గిపోవడం ఇందుకు నిదర్శనం. 2020-21లో 7 కోట్లు గా ఉన్న డీటీహెచ్ వినియోగదారులు.. 2023-24 (గత ఏడాది మార్చికల్లా)లో 6 కోట్లకు పడిపోయినట్టు టెలికం రెగ్యులేటర్ ట్రాయ్ గణాంకాలు చెప్తున్నాయి మరి. ఇప్పుడు ఇంకా తగ్గిపోయినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఈ పరిణామాలన్నీ కూడా డీటీహెచ్ ఆపరేటర్లను ఇతర ప్రత్యామ్నాయ మార్గాలు, పోటీ సంస్థ ల్లో విలీనాల వైపు నడిపిస్తున్నాయి. చివరకు టాటా ప్లే సైతం బింజ్ పేరిట ఓటీటీ యాప్‌ను తీసుకొచ్చిందంటే మార్కెట్‌లో ట్రెండ్ ఏ స్థాయిలో మారిందో అర్థం చేసుకోవచ్చు

# రెన్యూవబుల్ ఎనర్జీలోకి మైక్రోమాక్స్

micromax

దేశీయ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ మైక్రోమాక్స్ ఇన్ఫర్మేటిక్స్.. రెన్యూవబుల్ ఎనర్జీ విభాగంలోకి అడుగుపెట్టింది. ఇందుకోసం ఎనర్జీ స్టార్టప్‌ను ప్రారంభించింది కూడా. ఈ కొత్త వెంచర్‌తో దేశీయ సోలార్ ప్యానెల్ తయారీలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలనే లక్ష్యంగా పెట్టుకున్నది.అలాగే సుస్థిర ఇంధనాన్ని విస్తృత పరచడంతోపాటు ప్రతిష్ఠాత్మకమైన క్లీన్ ఎనర్జీ మిషన్‌కు మద్దతునిస్తున్నదని కంపెనీ ఎండీ రాజేశ్ అగర్వాల్ తెలిపారు. రెసిడెన్షియల్, కమర్షియల్, ఇండస్ట్రీయల్ కోసం అధిక సామర్థ్యం కలిగిన సౌర ఫలకాలను ఉత్పత్తి చేయాలని నిర్ణయించినట్లు, ఇందుకోసం ప్రత్యేక యూనిట్‌ను నెలకొల్పబోతున్నట్లు ఆయన ప్రకటించారు.

---

# లాభాల్లోకి స్పైస్‌జెట్




స్పైస్‌జెట్ ఎట్టకేలకు లాభాల్లోకి వచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.25 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది.క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో సంస్థ రూ.300 కోట్ల నష్టాన్ని నమోదు చేసుకున్న విషయం తెలిసిందే. అలాగే సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 36 శాతం నష్టపోయి రూ.1,850.4 కోట్ల నుంచి రూ.1,178.7 కోట్లకు పడిపోయింది.

# ఇన్ఫీ ఉద్యోగులకు తీపికబురు!

దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ ఉద్యోగులకు తీపికబురును అందించింది. అసాధరణ ప్రతిభ కనబరిచిన ఉద్యోగుల వేతనాలను 20 శాతం వరకు పెంచబోతున్నది. ఐటీ రంగం అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత తరుణంలో ఇన్ఫోసిస్ ఉద్యోగుల వేతనాలను పెంచబోతుండటం విశేషం. సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను మూడు విభాగాలుగా విభజించింది. వీరిలో కంపెనీ అంచనాలు అందుకున్నవారికి 5-7 శాతం వరకు, మెరుగైన పనితీరు కనబరిచిన వారికి 7-10 శాతం, అత్యుత్తమ ప్రతిభ కనబరిచినవారికి 10-20 శాతం వరకు ఇంక్రిమెంట్లు అందించినట్లు తెలుస్తున్నది. వీరిలో 20 శాతం అందుకున్నవారు మాత్రం చాలా తక్కువ స్థాయిలో ఉన్నారని తెలుస్తున్నది. పెరిగిన జీతభత్యాలు జనవరి 1 నుంచి వర్తించనున్నది.




# పాకిస్థాన్ వర్సెస్ బంగ్లాదేశ్ మ్యాచ్ రద్దు..

పాకిస్థాన్, బంగ్లాదేశ్ మధ్య చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా రావల్పిండిలో ఇవాళ జరగాల్సిన గ్రూప్ ఏ మ్యాచ్ వర్షం వల్ల రద్దు అయ్యింది. ఒక్క బంతి కూడా పడకుండానే మ్యాచ్‌ను రద్దు చేశారు. దీంతో రెండు జట్లు చెరో పాయింట్ లభించింది. ఆతిథ్యదేశం పాకిస్థాన్ గ్రూపులో ఒక పాయింట్‌తో నాలుగవ స్థానంలో నిలిచింది. ఒక్క మ్యాచ్ కూడా నెగ్గకుండానే టోర్నీ నుంచి పాక్ నిష్క్రమించింది.న్యూజిలాండ్, ఇండియా చేతిలో ఓడిన పాక్ జట్టు.. తన చివరి మ్యాచ్‌లో సత్తా చాటనుకున్నది. కానీ వర్షం వల్ల ఆ అవకాశం దక్కలేదు. 2017లో చాంపియన్స్ ట్రోఫీ గెలిచి, ఈ సారి డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన పాకిస్థాన్‌కు టోర్నీలో చేదు అనుభవం మిగిలింది. పాకిస్థాన్ కన్నా ఉత్తమ నెట్ రన్‌రేట్ కలిగి



ఉన్న బంగ్లాదేశ్ జట్టు గ్రూప్ ఏలో మూడవ స్థానంలో నిలిచింది.రావల్పిండిలో బుధవారం రాత్రి మొత్తం వర్షం కురిసింది. దీంతో మైదానం చిత్తడిగానే ఉన్నది. పలుమార్లు ఇవాళ అంపైర్లు .. పిచ్‌ను పరిశీలించినా.. ఆటకు అనుకూలంగా లేకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేశారు. గ్రూపు ఏ నుంచి న్యూజిలాండ్, ఇండియా జట్లు సెమీఫైనల్లోకి ప్రవేశించాయి. ఆటగాళ్లలో అనుభవం లేకపోవడం వల్లే టోర్నీ నుంచి పాకిస్థాన్ త్వరగా నిష్క్రమించినట్లు తాత్కాలిక చీఫ్ సెలెక్టర్ అకీబ్ జావెద్ తెలిపారు. చాంపియన్స్ ట్రోఫీ గ్రూపు బీ నుంచి ఇంగ్లండ్ జట్టు ఔట్ అయ్యింది. అయితే సెమీస్‌లోకి వెళ్లేందుకు ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్తాన్, సౌత్ ఆఫ్రికా పోటీపడుతున్నాయి.

# చాంపియన్స్ ట్రోఫీలో ఆస్తికరంగా మారిన సెమీస్ బెర్తులు..! టీమిండియాను ఢీకొట్టే జట్టు ఏదీ..?

చాంపియన్స్ ట్రోఫీలో గ్రూప్-బీలో పోరు ఆసక్తికరంగా మారింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై ఆఫ్ఘనిస్తాన్ జట్టు విజయం సాధించింది. దాంతో సెమీస్ రేసు ఆసక్తికరంగా మారింది. గ్రూప్-బీ నుంచి ఎలిమినేట్ అయిన తొలి జట్టుగా ఇంగ్లాండ్ నిలిచింది. ఆ గ్రూప్‌లో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్తాన్‌కు ఇంకా సెమీ ఫైనల్ రేసులో ఉన్నాయి. ఇక ఇప్పటికే గ్రూప్-ఏలో సెమీ ఫైనల్స్‌కు రెండు జట్లు చేరుకున్నాయి. భారత్, న్యూజిలాండ్ సెమీస్ బెర్తులు ఖరారయ్యాయి. ఈ రెండు జట్లు గ్రూప్‌లో ఏ స్థానంలో ఉంటాయన్నది క్లారిటీ లేదు. అలాగే, సెమీస్‌లో ఏయే జట్లు పోటీపడుతాయన్నది తేలలేదు. గ్రూప్-ఏ, గ్రూప్-బీలో ఇంకా రెండు మ్యాచులు మిగిలి ఉన్నాయి.గ్రూప్-ఏలో పాయింట్ల పట్టికలో ఎవరు అగ్రస్థానంలో నిలుస్తారో మార్చి 2న తేలనున్నది. ఆ రోజున భారత్-న్యూజిలాండ్ జట్లు పోటీపడనున్నాయి. ఆ మ్యాచ్‌లో గెలిచిన జట్లు గ్రూప్-ఏలో అగ్రస్థానంలో నిలిచి.. సెమీఫైనల్స్‌లో గ్రూప్-బీలో రెండోస్థానంలో ఉన్న జట్టుతో తలపడుతుంది. గ్రూప్-ఏలో రెండోస్థానంలో ఉన్న జట్టు.. గ్రూప్-బీలో అగ్రస్థానంలో ఉన్న జట్టుతో పోటీపడుతుంది. గ్రూప్-ఏలో గురువారం పాకిస్తాన్-




బంగ్లాదేశ్ మధ్య మ్యాచ్ జరుగనున్నది. అయితే, మ్యాచ్ కేవలం లాంఛనప్రాయంగా మాత్రమే జరుగనున్నది. ఇప్పటికే రెండుజట్లు చాంపియన్స్ ట్రోఫీ నుంచి ఎలిమినేట్ అయ్యాయి. ఆడిన రెండు మ్యాచుల్లో ఓటమిపాలయ్యాయి. ఇక గ్రూప్-బీలో సమీకరణాలు ఆసక్తికరంగా ఉన్నాయి. చివరి రెండు మ్యాచుల్లో ఒకటి ఆఫ్ఘనిస్తాన్-ఆస్ట్రేలియా మధ్య దక్షిణాఫ్రికా-ఇంగ్లాండ్ మధ్య మరో మ్యాచ్ జరుగనున్నది. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా విజయం సాధిస్తే సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఆఫ్ఘనిస్తాన్‌ను ఆస్ట్రేలియా ఓడిస్తే.. ఇంగ్లాండ్‌తో దక్షిణాఫ్రికా మ్యాచ్ ఫలితంతో సంబంధం లేకుండా నేరుగా సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. అయితే, ఆఫ్ఘనిస్తాన్ ఆస్ట్రేలియాను ఓడిస్తే.. ఆ జట్టు సెమీస్‌కు చేరుతుంది. ఆస్ట్రేలియా సెమీస్ చేరాలంటే.. ఇంగ్లాండ్-సౌతాఫ్రికా మ్యాచ్ ఫలితంపై ఆధారపడి ఉంటుంది. ఇంగ్లాండ్ జట్టు సౌతాఫ్రికాను భారీ తేడాతో ఓడిస్తేనే సాధ్యమవుతుంది. ఆసిస్ రన్‌రేట్ (ం0.475) కంటే.. ప్రొటీస్ జట్టు రన్‌రేట్ (ం2.140) ఎక్కువగా ఉన్నది. గ్రూప్-బీలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు గెలిస్తే.. న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్‌లో భారత్ గెలిస్తే.. రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా.. సెమీస్‌లో ఆస్ట్రేలియాను ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. భారత్ పాయింట్ల పట్టికలో రెండు స్థానంలో నిలిస్తే మాత్రం దక్షిణాఫ్రికాతో తలపడాల్సి ఉంటుంది. మరో వైపు ఆస్ట్రేలియాను ఆఫ్ఘనిస్తాన్ ఓడిస్తే.. దక్షిణాఫ్రికాతో తలపడాల్సి రావొచ్చు. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్లు ఓడిపోతే మాత్రం.. భారత్ సెమీస్‌లో ఆఫ్ఘనిస్తాన్‌ను ఎదుర్కొంటుంది.. భారత జట్టు న్యూజిలాండ్‌ను ఓడించి.. గ్రూప్-ఏలో అగ్రస్థానంలో ఉంటే.. దక్షిణాఫ్రికా-ఆస్ట్రేలియా ఓడిపోతే.. రెండు జట్లలో ఏ జట్టు రన్ రేట్ మెరుగ్గా ఉంటుందో చూడాల్సి ఉంటుంది. మెరుగైన రన్‌రేట్ ఉన్న జట్లు మాత్రమే రెండోస్థానంలో నిలిచి సెమీస్‌కు చేరుతాయి.

# స్పోర్ట్స్

# కేరళ పోరాటం

**-తొలి ఇన్నింగ్స్‌లో 131/3**



**నాగ్‌పూర్**

సుదీర్ఘమైన చరిత్ర కలిగిన రంజీ ట్రోఫీ చరిత్రలో తొలిసారి ఫైనల్ ఆడుతున్న కేరళ.. విదర్భతో జరుగుతున్న టైటిల్ పోరులో పోరాడుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో విదర్భను 379 పరుగులకు ఆలౌట్ చేసిన కేరళ.. ఆ తర్వాత బ్యాటింగ్ చేస్తూ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 39 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 131 పరుగులు చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో ఆ జట్టు ఇంకా 248 పరుగులు వెనుకబడి ఉంది. ఆదిత్య సర్వతె (66 నాటౌట్)తో పాటు కేరళ సారథి సచిన్ బేబీ (7 నాటౌట్) క్రీజులో ఉన్నారుఅహ్మద్ ఇమ్రాన్ (37)తో కలిసి మూడో వికెట్‌కు ఆదిత్య 93 పరుగులు జోడించి కేరళను ఆదుకున్నాడు. అంతకముందు 256/4 వద్ద రెండో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన విదర్భ.. ఓవర్ నైట్ స్కోరుకు మరో 123 పరుగులు జతచేసి ఆలౌట్ అయింది. తొలిరోజు సెంచరీ హీరో డానిష్ (153) మరో 15 పరుగులు జోడించి ఔట్ అవగా లోయరార్డర్ బ్యాటర్లు క్రీజులో నిలవలేకపోయారు. మూడో రోజు కేరళ.. విదర్భ బౌలర్లను ఏ మేరకు అడ్డుకుంటుందనేదానిపై ఈ మ్యాచ్‌లో ఇరుజట్ల విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి.